10 ANNIVERSARY Celebration

www.tmedia.net.in

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 79
పేజీలు : 3

బుధవారం 08.10.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX

టి-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...

Spot Speed NEWS

epaper,www.tmedia.net.in YouTube facebook


# గ్రూప్-1 నియామకాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ



**టి మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్:** తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక అయిన వారికి నియామక పత్రాలు అందిచడంపై స్టే ఇవ్వాలని వారు కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్జిల ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడంపైనా అభ్యర్థుల తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

### విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలి

ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లు అన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈనెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈలోగా చేపట్టిన నియామకాలు అన్ రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని ధర్మాసనం సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.

### నియామకపత్రాలు ఇచ్చేసిన ప్రభుత్వం

గ్రూప్-1కు ఎంపిక అయిన మొత్తం 562 మందికి గత నెల 27న సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఎంపికైన అభ్యర్థులతో ఉద్యోగ ప్రమాణం చేయించారు. విధుల్లో నిజాయతీ, నిబద్ధతతో వ్యవహరిస్తామని సీఎం ప్రమాణం చేయించారు. గ్రూప్-1 నియామక పత్రాలు అందుకుని విధుల్లో చేరుతున్న వారు సేవాభావంతో ముందుకు సాగాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

ఆన్సర్ షీట్లను తొందరపడి డిస్పోజ్ చేయొద్దు

రాష్ట్రంలో గ్రూప్-1 నియామకాల్లో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలు తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్-1 ఉద్యోగ నియామకాల వివాదం న్యాయస్థానాల్లో తేలేవరకు అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను తొందరపడి డిస్పోజ్ చేయొద్దని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 నోటిఫికేషన్ నుంచి ఫలితాల ప్రకటన వరకు అనేక తప్పులు చేసిందని, రాష్ట్రపతి ఉత్తర్వులను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయస్థానాలు తుది తీర్పు ఇచ్చే లోపు ప్రభుత్వం అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను డిస్పోజ్ చేస్తే నిరుద్యోగులతో కలిసి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్?ను స్తంభింపచేస్తామని ఆమె హెచ్చరించారు.

# మంత్రులు అడ్లూరి, పొన్నం మధ్య వివాదం

## - ఫోన్‌లో మాట్లాడిన మహేశ్‌కుమార్ గౌడ్



**టి మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ప్రచారంపై సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పందించారు. తనపై చేసిన వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ స్పందించాలని డిమాండ్ చేశారు. తాను పక్కన ఉంటే మరో మంత్రి వివేక్ ఓర్చుకోవడం లేదని, లేచి వెళ్లి పోతున్నారని ఆరోపించారు. పొన్నం మాదిరిగా అహంకారంగా మాట్లాడటం తనకు రాదని అన్నారు. ఆయన తన తప్పు తెలుసుకుంటారని అనుకున్నానని ఇప్పటికీ మారకపోతే తర్వాత జరిగే పరిణామాలకు ఆయన బాధ్యత వహించాల్సి ఉంటుందని అడ్లూరి వ్యాఖ్యానించారు. త్వరలోనే సోనియాగాంధీ, రాహుల్, ఖర్గే, మీనాక్షి నటరాజ్‌ను కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ వెల్లడించారు.

### మరింత జటిలం చేయవద్దని మహేశ్‌కుమార్ గౌడ్ సూచన :

మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్‌ల మధ్య తలెత్తిన వివాదంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. ఇద్దరి మధ్య చోటు చేసుకున్న వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరగడం పొన్నం వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి స్పందించడంతో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ జోక్యం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ ఉదయం ఇద్దరితో ఫోన్‌లో మాట్లాడి వివాదాన్ని మరింత జటిలం చేయవద్దని సూచించినట్లు సమాచారం. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని ఒకరికొరు సహకరించుకోవాలని చెప్పినట్లుగా పీసీసీ వర్గాలు తెలిపాయి. పీసీసీ అధ్యక్షుడిగా జోక్యం చేసుకోవడంతో ఇద్దరు మంత్రుల మధ్య చోటు చేసుకున్న వివాదానికి తెరపడినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

### అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను :

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో మంత్రి స్పందించారు. పీసీసీ అధ్యక్షుడు తనతో మాట్లాడారని, అదే ఫైనల్ అని వెల్లడించారు. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించానని, అడ్లూరి వ్యాఖ్యలపై తాను స్పందించనని స్పష్టం చేశారు. పార్టీ పరంగా తమకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యమని అన్నారు.

# హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం

## - ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



**టి మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్ బ్యూరో:** ద్రోణి, క్యుంబులోనింబస్ మేఘాల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. హైదరాబాద్? నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మధ్యాహ్నం వరకు ఎండతో ఉక్కపోతగా ఉండగా సాయంత్రం ఐదు గంటల సమయంలో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. నగరంలోని కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్ బాగ్, లకిడికాపుల్, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణ గూడ, నెక్లెస్ రోడ్, ట్యాంక్ బండ్ , ఖైరతాబాద్, రాజేంద్రనగర్, కిస్మత్ పూర్, అత్తాపూర్, శివరాంపల్లి, గండిపేట్?లలో భారీగా వర్షం కురుస్తుంది. లంగర్ హౌస్, కార్వాన్, జియాగూడ, గుడిమల్కాపూర్, తాళ్లగడ్డ పరిసర ప్రాంతాల్లో ఓమాదిరిగా వర్షం కురుస్తోంది.రాయదుర్గం, గచ్చిబౌలి, పంజాగుట్ట, అమీర్ పేట్, చార్మినార్, బహదూర్ పురా, యకత్ పురా, చాంద్రాయణగుట్ట, బార్కస్, ఫలక్ నుమా ప్రాంతాల్లో సాధారణ వర్షాపాతం నమోదైంది. నగరవాసులు పనులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో ఒక్కసారిగా వర్షం కురవడంతో ట్రాఫిక్?కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్లపై వర్షం వల్ల వచ్చిన వరదతో వాహనాలు మెల్లగా ముందుకు కదులుతున్నాయి. పంజాగుట్ట ప్రధాన కూడలి వద్ద రోడ్లు జలమయమయ్యాయి. ఖైరతాబాద్ లకడీకపూల్ మార్గాల్లో ట్రాఫిక్?కు అంతరాయం ఏర్పడింది. బంజారాహిల్స్ కేసీపీ జక్షన్ వద్ద రోడ్లపై నీరు నిలిచి పంజాగుట్ట వైపు వెళ్లే వాహనాలకు తీవ్ర ఆటకం ఏర్పడంది.నగర శివారు అబ్దుల్లాపూర్ మెట్?లో వర్షం దంచి కొడుతోంది.తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం : క్యుములోనింబస్ మేఘాల వల్ల ఇవాళ పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. మధ్య తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది

# తయారీ అక్కడ - బాట్లింగ్ ఇక్కడ

అన్నమయ్య టూ ఎన్టీఆర్ జిల్లాకు మద్యం లింకులు

మిగతా 3లో..



# ఈ-క్రాప్ నమోదు గడువు అక్టోబర్ 25

రైతులకు ఊరటనిచ్చిన ప్రభుత్వం

మిగతా 3లో..

# ఆలయాల అభివృద్ధికి రూ.290 కోట్లు

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం



**టి మీడియా, అక్టోబర్ 7, విజయనగరం జిల్లా :** విజయనగరం జిల్లాలో దసరా ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధ పైడితల్లి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోంమంత్రి తనేటి వనిత అనిత, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కొత్త దశను ఆరంభించిందని తెలిపారు. "రాష్ట్ర ప్రభుత్వం తరఫున పైడితల్లికి పట్టువస్త్రాలు సమర్పించడం నాకు గొప్ప గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నాను" అని మంత్రి అన్నారు.

### ప్రభుత్వం కీలక నిర్ణయం

మంత్రిమాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో సమూల మార్పులు తీసుకురావాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది" అన్నారు. కామన్ గుడ్ ఫండ్ ద్వారా 210 ఆలయాల్లో రూ.290 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. పురాతన ఆలయాలను వెలుగులోకి తీసుకురావడం, ధార్మిక సంపదను రక్షించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఆలయాల ఆధునికీకరణతో పాటు, పూజారుల సంక్షేమం, ధూప దీప నైవేద్యం వంటి పథకాలను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు.

ధూపదీపనైవేద్యం పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 5 వేల ఆలయాలకు నెలకు రూ.10,000 చొప్పున కేటాయిస్తున్నాం. ఆలయాల నిర్వహణకు అవసరమైన సదుపాయాలు, పూజా సామగ్రి అందించడానికి ఈ నిధులు ఉపయోగపడతాయి" అని మంత్రి చెప్పారు.

### పైడితల్లి ఆలయ పునర్నిర్మాణానికి రూ.1.80 కోట్లు

మంత్రి మాట్లాడుతూ, విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.1.80 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ పనులకు అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా అక్టోబర్ 9న శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదనంగా అవసరమైతే మరిన్ని నిధులు కూడా కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

### విజయవాడలో రికార్డు స్థాయి వేడుకలు

రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలలో ఉత్సవాలు గతంలో ఎన్నడూ లేనివిధంగా వైభవంగా నిర్వహించామని మంత్రి అన్నారు. తిరుమల బ్రహ్మోత్సవాలు, విజయవాడ కనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించింది" అని తెలిపారు.

### ఆలయాల పునరుద్ధరణ కూటమి లక్ష్యం

గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో ఆలయాల అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని మంత్రి ఆనం విమర్శించారు.కూటమి ప్రభుత్వంగా మేము ఆలయాల పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం. వైఎస్సార్సీపీ హయాంలో ధ్వంసమైన ఆలయాల కేసులను పునర్విచారణ చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల మద్దతు అవసరమని మంత్రి ఆనం పిలుపునిచ్చారు. "మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలైన ఆలయాల అభివృద్ధి ప్రతి ఒక్కరి కర్తవ్యమని" అన్నారు.

# లైసెన్స్ రెన్యువల్ చేసుకోవడం మర్చిపోయారా?

## అయితే వేలల్లో ఫైన్ కట్టాల్సిందే

**టి మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్‌కు చెందిన రాజశేఖర్ అనే వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని చాలా కాలమైంది. ఓ రోజు ట్రాఫిక్ పోలీసులు వారి తనిఖీలలో భాగంగా బండి ఆపి లైసెన్స్ అడిగితే పర్సులోంచి తీసి చూపించారు. చెక్‌చేస్తే లైసెన్స్ గడువు తీరి మూడేళ్లు కావోచ్చింది. వెంటనే ఏం చేయాలో తెలియక నాలుక్కరుచుకుని ఫైన్ కట్టి బయటపడ్డారు. రెన్యువల్‌కు సంబంధిత ఆర్టీఏ ఆఫీసుకు వెళితే ఫైన్ కిందే రూ.3 వేలు, ఇతర ఛార్జీలు కట్టాలని చెప్పారు.

**జీవన ఉపాధికి ప్రభావం :**
విశాఖపట్నానికి చెందిన వెంకటేశ్ అనే లారీ డ్రైవర్. లైసెన్స్ గడువు తీరి దాదపుగా నాలుగేళ్లయింది. దీంతో ఆర్టీఏ అధికారులు ఏడాదికి వెయ్యి చొప్పున రూ. 4 వేల జరిమానాతో పాటు రెన్యువల్‌కి అదనంగా ఫీజు కట్టాలన్నారు. ఇంత డబ్బు ఎలా కడతాం? అంటూ ఓ స్నేహితుడి సలహాతో మళ్లీ లెర్నర్ లైసెన్స్ తీసుకున్నారు.




**నిర్లక్ష్యంతో పెద్ద చిక్కులు :**
కానీ అప్పటికే భారీ వాహనాల లైసెన్స్ (హెవీ) అతని పేరు ఉండడంతో అధికారులు ఆయన లైసెన్స్‌లను పూర్తిగా ఆపేశారు. ఆ ప్రభావం వెంకటేశ్? జీనవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపింది. డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ చాలా చిన్న పనే. కానీ ఆ విషయంలో చేసే నిర్లక్ష్యం పెద్ద చిక్కులను కచ్చితంగా తెచ్చి పెడతాయి. అందుకే ఈ విషయంలో చాలా అప్రమత్తత అవసరం.చాలామంది డ్రైవింగ్ లైసెన్స్‌లను సకాలంలో రెన్యువల్? చేసుకునే విషయంలో నిర్లక్ష్యంగా ఉంటారు. మరికొందరు గడువును ఎప్పటివరకు ఉందని గుర్తుపెట్టుకోరు.ఆలస్యం చేయడం వల్ల ఇందులో చాలా సమస్యలు వస్తాయి. ఏదైనా ప్రమాదం జరిగితే తప్పు ఎదుటివారిది అయినా లైసెన్స్ లేనందుకు మనమే ఇబ్బందుల్లో పడాల్సిన పరిస్థితి వస్తుంది.డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగిసిన వెంటనే తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలి. గడువు దాటి ఏడాదిలోపు అయితే రూ.1000 ఫైన్ కట్టాల్సి వస్తుంది .గడువు ముగిసి ఏడాది దాటిందంటే జరిమానాలు చెల్లించడంతో పాటు, మళ్లీ లెర్నర్ లైసెన్స్ పరీక్ష రాయాలి. శాశ్వత లైసెన్స్‌కు డ్రైవింగ్ టెస్ట్?కు హాజరుకావాలి.కొందరు వేలకువేలు ఫైన్? కట్టడం ఎందుకని కొత్తగా అప్లై చేస్తుంటారు. ఒక వ్యక్తి రెండు డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండటం మోటారు వాహనాల చట్టం ప్రకారం మన దేశంలో నేరంగా పరిగణిస్తారు.పాత లైసెన్స్ ఆధార్‌తో అప్‌డేట్ అయి ఉంటే మాత్రం మళ్లీ కొత్తగా అప్లై చేస్తే సాఫ్ట్‌వేర్ ఇట్టే పట్టుకుంటుంది.

**బండికి సైతం :**
కొత్త వాహనం కొనుగోలు చేసినప్పుడు తాత్కాలిక రిజిస్ట్రేషన్ (టీఆర్) నంబరు ఇస్తారు. దీని గడువు నెల రోజులు మాత్రమే ఉంటుంది. ఈలోపు బండికి శాశ్వత రిజిస్ట్రేషన్ తీసుకోవాల్సి ఉంటుంది. సమయం లేకనో, గుర్తులేదనో చాలా మంది మళ్లీ ఎప్పుడైనా చేద్దాంలే అని వాయిదా వేస్తుంటారు. కొత్త బండి కొన్నప్పుడు ఐదేళ్లకు ఇన్సూరెన్స్ ప్రీమియం కడతాము. అయితే నిబంధనల్ని పాటించినప్పుడే వాహనానికి బీమా వర్తిస్తుంది. నెలలోపు రిజిస్ట్రేషన్ చేయించకపోతే నిబంధనల్ని ఉల్లంఘించినట్లే అవుతుంది. డ్రైవింగ్? లెసెన్స్? రెన్యువల్? చేసుకోవడం మాత్రం మరచిపోవద్దు.

## పరదా చాటున భయంకర నిజాలు?

- అఖిలపక్ష ఐక్యవేదిక ఆరోపణ

**టీ మీడియా, అక్టోబర్ 7, వనపర్తి బ్యూరో :**



మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ ఎదురుగా గతంలో మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఒక బడా వ్యాపారి సెల్లులార్ కోసం తవ్వడంతో అప్పట్లో దీనిపై ఐక్యవేదిక స్పందించి ఫిర్యాదు చేయడంతో నిలిపివేశారు. దాంతో వదిలివేసిన పెద్ద గుంత పిచ్చి మొక్కలు మొలచి.. వర్షం నీళ్ళు నిలవడంతో చుట్టుపక్కల వ్యాపారులు, ప్రజలు రోగాల పాలు పడుతున్నారని, పక్కనే ఉన్న మరో రియల్ ఎస్టేట్ వ్యాపారీ ఆయనకు తోడవడం తో దానికి పరదా కట్టి ముసి వేశారని, దానిపై చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ గారిని కోరుతున్నామని... వనపర్తి లో డబ్బులు తీసుకుని టౌన్ ప్లానర్స్ పలు కట్టడాలకు పర్మిషన్ లేకున్నా చూసి చూడనట్టు ఉంటున్నారని ఇలాంటి వాటికి అఖిలపక్ష ఐక్యవేదిక మున్సిపాలిటీ పైన అవినీతి వారోత్సవాలు చేస్తుందని, మున్సిపాలిటీలో ఉన్న రెవెన్యూ, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ లపై స్టింగ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని, ఒక్కొక్క శాఖ పైన వారానికి ఒక అవినీతి నిజాలు బయట పెడతామని ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా"సతీష్ యాదవ్ తెలిపారు

# బాలుర హాస్టల్లోకొమురం భీమ్ వర్ధంతి

**టీ మీడియా,అక్టోబర్ 7, చిన్నంబావి :**
మండల పరిధిలోని కొప్పునూర్ బాలుర ఎస్సీ హాస్టల్లో మంగళవారం ఉదయం ప్రార్థన సమయంలో కొమురం భీమ్85 వ వర్ధంతి సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ - 1901 అక్టోబర్ 22 న జన్మించిన కొమురం భీమ్ ఆనాడే ఆదివాసి బిడ్డలకోసం పోరాడి వీరమరణం పొందిన మహనీయుడు. మన తెలంగాణ రాష్ట్ర ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు.నిజాం ప్రభుత్వంపై జల్ – "జంగల్ –జమిన్"అనే నినాదంతో పోరాడి ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామాలన్ని ఏకం చేసి,ఆ చైతన్యంతో ఆదివాసి గిరిజన తెగల హక్కుల పరిరక్షణకు,అడవులపై వారికున్న అధికారాన్ని తిరిగి పొందడమే లక్ష్యంగా పోరాడి,నిజాం ప్రభుత్వంపై సంచలనం సృష్టించిన గోండు గిరిజన నాయకుడు.ఎక్కడ పీడన ఉంటుందో,ఎక్కడ హక్కుల అణచివేత ఉంటుందో అక్కడే స్వేచ్ఛ,హక్కుల కోసం పోరాటం మొదలవుతుందని నిరూపించిన



నాయకుడు.ఇప్పటికి ఆదిలాబాద్ జిల్లా జోడెఘాట్ గ్రామంలో ఆయన ఆ రోజుల్లో వాడిన ఆయుధాలు,ఇత్తడితో చేసిన సామాగ్రి,ఆయన ధరించిన దుస్తులు,వస్తువులు అక్కడున్న మ్యూజియంలో కళ్ళకు కట్టినట్టే కనిపిస్తాయి.గిరిజన ఆదివాసి బిడ్డలకోసం నిరంతరం పోరాడి 1940 అక్టోబర్ 7 వ తేది రోజు వీర మరణం పొందినా, ఇప్పటికి ఆయన ఆశలు,ఆశయాలు సంపూర్తిగా నెరవేరకపోవడం విచారకరం.ఆయన ఆదివాసి గిరిజనులకోసం చేసిన కృషిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఆదిలాబాద్,కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అంతటా ఆదికారికంగా ప్రభుత్వ స్కూల్స్,కళాశాలలు, కార్యాలయాల కన్నింటికి సెలవు ప్రకటించారు.వారు చేసిన సేవలు,త్యాగాలు గుర్తు చేసుకుంటూ, 85వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డితో పాటు విద్యార్థులు, వర్కర్స్ నరేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో విజయం కొరకు పోరాడాలి

**టీ మీడియా, అక్టోబర్ 7, కొత్తకోట :**
దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండలం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి. కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి స్థానం నుండి పోటీచేసి విజయం సాధించే దిశగా కృషి చేయాలని కార్యకర్తలు కోరారు.అధికార కాంగ్రెస్ పార్టీ అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల అధ్యక్షుడు నరసింహ, మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షులు భరత్ భూషణ్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కోటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాసమోని సాయిరాం, ఫిలిం బోర్డు మెంబర్ పబ్బ నరేందర్ గౌడ్, స్టార్ బాలు, బాబా శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, చిన్న,మూర్తి, రాజామౌళి వివిధ గ్రామాల ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో లేను..

- బొంతు రామ్మోహన్ కీలక వ్యాఖ్యలు

**టి మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్ బ్యూరో :**



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో లేను.. బొంతు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ టికెట్ ఎవరికి ఇస్తారనే ఉత్కంఠ నడుమ బొంతు రామ్మోహన్ కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో తాను లేనని స్పష్టం చేశారు. టికెట్ కోసం ఎవరిని అడలేదని తెలిపారు. అభ్యర్థిని హైకమాండ్ నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. అభ్యర్థి ఎవరైనా సరే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని వెల్లడించారు.కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, సీఎన్ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్‌లు జూబ్లీహిల్స్ సీటు ఆశిస్తున్నారని ప్రచారం ఉంది.వీరిలో నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, సీఎన్ రెడ్డి పేర్లను కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ సర్కార్ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. వీరిలో ఒకరిని త్వరలోనే ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బొంతు రామ్మోహన్ తాను అభ్యర్థి రేసులో లేనని చెప్పడం గమనార్హం. ఇదిలా ఉంటే.. మరో ఆశావహ అభ్యర్థి నవీన్ యాదవ్‌పై ఇవాళ క్రిమినల్ కేసు నమోదైంది. నవీన్ యాదవ్ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా ఈ నెల 4న యూసుఫ్‌గూడలో ఓటర్లు కార్డులను పంపిణీ చేశారు. ఈవ్యవహారాన్ని ఎలక్షన్ కమిషన్ సీరియస్ తీసుకున్నది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి, యూసుఫ్‌గూడ సర్కిల్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రజినీకాంత్‌రెడ్డి మధురానగర్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. దీంతో నవీన్ యాదవ్‌పై బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసులు నమోదు చేశారు.

**జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డుల పంపిణీ.. కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు**

కాగా, హైదరాబాద్ జిల్లాలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 14న కౌంటింగ్ చేపట్టి, ఫలితాన్ని ప్రకటిస్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 13న విడుదలవుతుంది. అదేరోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 21వ తేదీని తుది గడువుగా విధించారు. ఈ నెల 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 24వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ఈ మేరకు ఎన్నికల సంఘం ఉప ఎన్నిక షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఉప ఎన్నికకు సోమవారం షెడ్యూల్ జారీకావడంతో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ మీడియా సమావేశంలో ప్రకటించారు. నవంబర్ 14న యూసుఫ్‌గూడలోని కేవీఆర్ స్టేడియం లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్టు తెలిపారు. జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యే గోపీనాథ్ మృతిచెందిన నేపథ్యంలో ఈ ఉపఎన్నిక జరగనున్నది. బీఆర్ఎస్ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ పేరును ఆ పార్టీ ప్రకటించింది. అధికార కాంగ్రెస్ పార్టీ ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు.



## గుంతలను పూడ్చాలని వినతి పత్రం

**టీ మీడియా, అక్టోబర్ 7, రామకృష్ణాపూర్:**
క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులు వర్షకాలంలో అంతర్గత వీధుల్లో బాగా ఎక్కువగా గుంతలు ఏర్పడ్డాయనీ,ఈ గుంతల వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని,ప్రజలు నిత్యం ప్రమాదాలకుగురవుతున్నారనీ, ఇప్పటికే కొన్ని రోడ్లపై చిన్నా పెద్దా ప్రమాదాలు సంభవించాయని,ఈ గుంతల వల్ల వాహనాలు దెబ్బతిన్నే ప్రమాదం ఉందనీ,స్కూల్ పిల్లలు, వృద్ధులకు నడవడం కూడా కష్టంగా మారిందనీ పుర కమిషనర్ కి మంగళవారం తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షులు, అడ్వకేట్ మోతే రాజలింగు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దాసరి స్వరాజ్యం,సప్పిడి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**టీ మీడియా, అక్టోబర్ 7, ఆత్మకూరు:**
శ్రీ శ్రీ శ్రీ మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని 3వ వార్డు లో గల వాల్మీకి కమ్యూనిటీ హాలు స్థలం దగ్గర వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ధర్మ పాలకుడు శ్రీరాముడి చరితను పరమపవిత్ర ఇతిహాసమైన రామాయణ మహాకావ్యం ద్వారా జగతికి అందించిన ఆదికవి అని, వాల్మీకి మహర్షి ఆశయాలకు అనుగుణనగా పని చేయాలని వాల్మీకి పెద్దలు అన్నారు.



## అంగన్ వాడి కేంద్రంలో పోషణమాసం

**టి మీడియా, అక్టోబర్ 7,పినపాక ప్రతినిధి**
అశ్వాపురం మండల పరిధిలోని మల్లెలమడుగు -3 గొత్తి కోయలు నివాసం వుం టున్న చింతకుంట అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి టీచర్ పద్దం దీప్తి స్థానికంగా లభించే ధా న్యములు, చిరుధా న్యములు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అనుబంధ ఆహార పదార్థాలను ముగ్గు రూపంలో ప్రదర్శించి బాలింతలకు గర్భిణీలకు అవగాహన కల్పించారు.ప్రాంతీయంగా పండే కూరగాయలు, పెరటి తోటలు పెంచడానికి అవగాహన కల్పించారు. మూడవ త్రైమాసికంలో ఉన్న గర్భిణీ మహిళలను అంగన్ వాడీ టీచర్లు గృహ సందర్శన చేసి పరామర్శించారు.



## ఆరు గ్యారెంటీల హామీ ఏమైంది..?

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా అక్టోబర్ 7 వనపర్తి బ్యూరో :**
కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీ లను నెరవేర్చనందుకు ఆరు గ్యారెంటీల బాకీ కార్డులను స్వయంగా ప్రజలకు వివరించడానికి బుధవారం ఉదయం7:30గంటలకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణంలోని గాంధీ నగర్ 20వ వార్డులో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల బాకీ కార్డును ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరుగుతుందనీ వారు అన్నారు.

# ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా అక్టోబర్ 7 వనపర్తి బ్యూరో :**



కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీసుశాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పి రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. మంగళవారం జిల్లాపోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీసు అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. సాక్షులను,బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని, బాధితులకు,సాక్షుల కు కేసుకు సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించాలని అన్నారు. కోర్టు సమాచారం ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత ఎస్సై లకు తెలియజేయాలని, అన్నారు.ఈ సందర్భంగా పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసులపురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులు, నాన్ బెయిలబుల్ వారెంట్స్, (ఎన్ బి డబ్ల్యు )సమన్స్ సమీక్షించి త్వరగా నాన్ బెయిలబుల్ వారెంట్స్ కోర్టులో హాజరుపరిచి ఎన్ బి డబ్ల్యూ లను పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శ మహనీయుడు వాల్మీకి మహర్షి

**టీ మీడియా ,అక్టోబర్ 7 ,ఆత్మకూర్:**



రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి నేటి సమాజానికి ఆదర్శనీయుడని మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ జి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. నేడు వాల్మీకి జయంతి పురస్కరించుకొని ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి మహర్షి ఆశయాలను అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గడ్డం భీమన్న, శ్రీధర్ జోషి, మహబూబ్ పాషా, కే ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రిజర్వాయర్ల ఏర్పాటుపై ఎమ్మెల్యే దృష్టి

- నిధుల గురించి సీఎంతో చర్చ

**టీ మీడియా అక్టోబర్ 7 వనపర్తి బ్యూరో :**
వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గ పరిధిలో నిర్మాణం చేపట్టబోయే పలు రిజర్వాయర్ లపై సుదీర్ఘంగా చర్చించారు.నూతనంగా నిర్మించబోయే గొల్లపల్లి రిజర్వాయర్, బుద్దారం స్టేజ్ 2 రిజర్వాయర్ నిర్మాణాలను చేపడితే నియోజకవర్గం పరిధిలో భవిష్యత్ తరాలకు సైతం సాగునీటి ఎద్దడి ఉండదని ఎమ్మెల్యే అభ్యర్థించారు.ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అదేవిధంగా ఖిల్లా ఘనపురం మండలంలోని ఘనపసముద్రం రిజర్వాయర్ ఏర్పాటు లో భూములు కోల్పోయిన అన్నదాతలకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కోరడంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే రైతులకు నష్టపరిహారం మంజూరు చేయనున్నట్లు తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## ఘనంగా వాల్మీకి మహర్షి గారి జయంతి

**టీ మీడియా, అక్టోబర్7, మేడ్చల్:**




వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా దుండిగల్ మున్సిపల్ ఆఫీసు నందు కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ ఆయన పటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడినారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య, రెవెన్యూ ఆఫీసర్ నగేష్ బాబు, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# కోచింగ్ సెంటర్ల పరిస్థితి ఏంటి?

**• అగ్ని ప్రమాదం జరిగితే**

**టి మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్ :**

ఉద్యోగం కొట్టాలనే ఆశయంతో ఎంతో మంది విద్యార్థులు ఇంటి నుంచి పట్టణాల్లోని కోచింగ్? సెంటర్స్?కు వెళుతూ ఉంటారు. హైదరాబాద్?లోని అమీర్?పేట్?, దిల్?సుఖ్?నగర్?, అశోక్?నగర్?, కూకట్?పల్లి, సికింద్రాబాద్? ప్రాంతాల్లో వందల కొద్దీ శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. అయితే ఇక్కడ కనీస సౌకర్యాలు, ఏదైనా ప్రమాదం జరిగితే తప్పించుకునేందుకు మార్గాలు ఉన్నాయా? శనివారం ఉత్తరప్రదేశ్?లో జరిగిన దుర్ఘటనతో అందరి దృష్టి నగరంలో నడుస్తున్న కోచింగ్? సెంటర్లపై పడింది. ఇప్పుడు అక్కడున్న పరిస్థితులు ఏంటి? అనే విషయాలను తెలుసుకుందాం. నగరంలో అధికారిక లెక్కల ప్రకారం సుమారు 120 శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. అనధి కారికంగా చెప్పాల్సిన పనే లేదు. కోచింగ్? సెంటర్లలో గ్రూప్స్? పరీక్షల శిక్షణ కోసం ఒక్కో అభ్యర్థి నుంచి రూ.50 నుంచి రూ.80 వేలు వసూలు చేస్తున్నారు. అదే యూపీఎస్సీ కోసమైతే రూ.లక్ష – రూ.1.2 లక్షలు వరకు వసూలు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం నిర్వాహకులు అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలి.



ఎక్కడా అవి కనిపించడం లేదు.

**పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు**

అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తక్షణ స్పందన కోసం అన్ని రకాల పరికరాలు కోచింగ్? సెంటర్లలో అందుబాటులో ఉంచాలి. అత్యవసర ద్వారాలు ఏర్పాటు చేయాలి. ప్రమాదాలు జరిగినప్పుడు తప్పించుకోవడంపై అభ్యర్థులకు అప్పుడప్పుడూ మాక్? డ్రిల్స్? సైతం నిర్వహించాలి. కోచింగ్? సెంటర్ల లోపలికి గాలి, వెలుతురు వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలి. ఒకే గదిలో వందల మంది విద్యార్థులను ఉంచకుండా చూడాలి. అప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే తప్పించుకోవడానికి వీలుగా ఉంటుంది. కోచింగ్? గదిలో ఫ్యాన్లు, ఏసీలు, కూలర్?లు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలి. ప్రతి కోచింగ్? సెంటర్?లో తప్పనిసరిగా ఫైర్? సేఫ్టీపై సూచనలు ఉండాలి.

**రానున్నది కొలువుల జాతర**

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రూప్?–1,2 ఉద్యోగాలు భర్తీ చేయడంతో త్వరలోనే మరిన్ని పోస్టులు భర్తీకి నోటిఫికేషన్? ఇవ్వడానికి కసరత్తును ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నోటిఫికేషన్ల కోసం అభ్యర్థులు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. ఆ నోటిఫికేషన్లు వచ్చిన వెంటనే యువత అంతా కోచింగ్? సెంటర్ల బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ, జీహెచ్?ఎంసీ అధికారులు ముందుగానే మేల్కొని తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

**హైదరాబాద్‌లోని కోచింగ్ సెంటర్లపై దృష్టి**

గతేడాది హైదరాబాద్?లోని అశోక్?నగర్?లోని కోచింగ్? సెంటర్లపై ఈటీవీ భారత్? ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. పలు కోచింగ్? సెంటర్లలో ఒకరు మాత్రమే నడవ గలిగే మెట్ల మార్గంతో మూడు, నాలుగు అంతస్తుల్లో శిక్షణ కేంద్రాలు నడుస్తున్నాయి. ఆ సెంటర్లలలో వేలాది మంది విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్నారు. ఒక మంచం పట్టే గదిలో 20 కుర్చీలతో ప్రైవేటు లైబ్రరీలు నిర్వహిస్తూ భద్రత డొల్లగా మారింది. కొన్ని కోచింగ్? సెంటర్లలో పాఠం వినేందుకు 500 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. కుర్చీలన్నీ ఒకదాని వెనుక ఒకటి ఏర్పాటు చేయడంతో ముందున్న వారు వెళ్లే వరకు మిగిలిన వారు కదల్లేని పరిస్థితి ఉంది. సరైన మరుగుదొడ్డి, పార్కింగ్? సౌకర్యం లేదు. కొన్ని ఇళ్లను ప్రైవేటు స్టడీ హాళ్లుగా మార్చేశారు.

**కోచింగ్ సెంటర్లలో జరిగిన ఘటనలు**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఓ కోచింగ్? సెంటర్?లో శనివారం అగ్నిప్రమాదం జరిగింది. షార్ట్? సర్క్యూట్? కారణంగా పేలుడు సంభవించిన దుర్ఘటనలో ఇద్దరు మృతి చెందగా, మరో ఏడుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. దిల్లీలో ఏడాది క్రితం ఓ కోచింగ్? సెంటర్? లైబ్రరీలో వరద చేరడంతో బయటకు వచ్చే అవకాశం లేక ముగ్గురు మృతి చెందారు. ఆ శిక్షణ కేంద్రాన్ని సెల్లార్?లో నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.



## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**టీ మీడియా ,అక్టోబర్ 7 ,పెబ్బేరు :**

మంగళవారంవనపర్తి జిల్లా పెబ్బెర్ మండలం పెంచికలపాడు గ్రామంలోని వాల్మీకి భవనం దగ్గర ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గ్రామ వాల్మీకులు ఘనంగా నిర్వహించడం జరిగింది వాల్మీకి చిత్రపటానికి పూలమాలలతో సత్కరించి స్వీట్ మిఠాయిలతో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గ్రామ మాజీ సర్పంచ్ గోవిందు నాయుడు వాల్మీకి పెద్దలు యువకులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది తదనంతరం జయంతి కార్యక్రమం సందర్భంగా వాల్మీకి బోయ సంఘం జిల్లా నాయకులు ముకుంద నాయుడు మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం శ్రీ రాముడి జీవిత చరిత్రను మనకి అందించి శ్రీ రామాయణ మహా కావ్యం రచించిన కారణజన్ముడు శ్రీ వాల్మీకి మహర్షి వారసులుగా తామంతా ఎంతో పుణ్యం చేసుకున్నామని వారి జీవితం మాకెంతో ఆదర్శమని తెలిపారు అదేవిధంగా వాల్మీకులను తక్షణమే ఎస్టి రిజర్వేషన్ లోకి చేర్చాలని మిగతా రాష్ట్రాల్లో బోయలు ఎస్సీ ఎస్టీలుగా వున్నారని మన దగ్గర మాత్రం ఎస్టీలో లేకుండా తీసేసి బీసీలో చేర్చి ఏ రంగంలో కూడా బోయలు అభివృద్ధి నోచకుండా అన్యాయం చేశారని తెలిపారు ఎలాంటి కులవృత్తి లేని వేటనే ప్రధాన వృత్తిగా అటవీ ప్రాంతంలో జీవించిన వాల్మీకి బోయలను ఎస్టీ రిజర్వేషన్ అమలుచేసి విధ్యావైద్యపరంగా ఆర్థికపరంగా రాజకీయంగా అన్ని రకాల వారికి ఎదిగే అవకాశం కల్పించాలని కోరారు వాల్మీకి బోయలు అధికంగా ఉన్న ఉమ్మడి జిల్లాలో తగిన రాజకీయ ప్రాధాన్యత అన్ని పార్టీలు కల్పించాలని కోరారు ఎన్నికల ముందు ఏ పార్టీ అయినా ఎస్టి రిజర్వేషన్ చేస్తామని చెప్పి హామీతో గద్దెనెక్కిన తర్వాత రిజర్వేషన్ అంశం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహిస్తున్నారని అమలు చేసేంతవరకు బోయ వాల్మీకులు ముందుకి కదలాలని వాల్మీకి యువత ఉద్యమించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గోవిందు నాయుడు నరసింహ నాయుడు జయన్న నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**టీ మీడియా,అక్టోబర్ 7,వెల్గటూర్ :**



ఈ నెల 2వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన యూవకుడు మృతి చెందాడు. వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన భోగ మల్లయ్య,తండ్రి నాగయ్య, 42,కులం పద్మశాలి యువకుడు ఈనెల 2 వ తేదీ రాత్రి సుమారు10:30 గంటల సమయంలో వెల్గటూర్ గ్రామంలో రోడ్డు దాటుతుండగా,అదే సమయానికిధర్మారావుపేట గ్రామానికి చెందిన కొప్పు సాయికుమార్ అనునతడు తనద్విచక్ర వాహనాన్ని అతివేగంగాఅజాగ్రత్తగా,నడిపి రోడ్డు దాటుతున్న మల్లయ్యను వాహనం తోబలంగా డికొట్టగా మల్లయ్యకు తీవ్రగాయాలు అయి ప్రాణాపాయ స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని అపెక్స్ ఆసుపత్రి,లో చేర్పించారు. చికిత్సపొందుతూ మంగళవారంఉదయం మల్లయ్య మృతిచెందాడు. మృతదేహానికి వెల్గటూర్ పోలీస్ లు శవపంచానామ నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.

## పుర కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు

**టీ మీడియా, అక్టోబర్ 7, రామకృష్ణాపూర్:**



తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర కమిషనర్ జి. రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అశాంతి కలిగిస్తే చర్యలు

**• ఎస్సై రవికుమార్**

**టీ మీడియా, అక్టోబర్ 7, మంథని:**



ముత్తారం మండలకేంద్రంలో. స్థానిక ఎన్నికల అమలు బాగంగా. పోలీస్ వాహనాలు తనిఖీ నిర్వహించారు. పోతారం గ్రామంలో అవగాహన కార్యక్రమంత్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ముత్తారం మండలఎస్సై ఎన్.రవికుమాం అవగాహన కల్పించారు. మంగళవారం పోతారం గ్రామంలో ప్రజానీకంతో మమేకమై ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఎటువంటి గొడవలు తలెత్తకుండా శాంతి భద్రతలు కాపాడాలని సూచించారు. ప్రజలు సోదరభావంతో మెలిగి, నియమ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. ఎవరు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.పి.ఓ శ్రావణ్ రెడ్డి, పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేటిఆర్‌ని కలిసిన శంభీపూర్ క్రిష్ణ

**టీ మీడియా, అక్టోబర్ 7, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పుట్టినరోజు పర్వదిన సందర్భంగా, విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ నందినగర్ నివాసం చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటిఆర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల్లోకి వెళ్లడం తప్ప మరో మార్గం లేదు

**• మావోయిస్టు నేత మల్లోజుల మరో సంచలన లేఖ**

**టి మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్:**



దేశంలో ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన మావోయిజం, ఇప్పుడు పూర్తిగా అంతరించిపోయే స్థితికి చేరుకుంది. ఆపరేషన్? కగార్?తో 2026 నాటికి పూర్తిస్థాయిలో నక్సలిజాన్ని అంతమొందిస్తామని కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ఆపరేషన్?లో భాగంగానే దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ మహా మహా నేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. దీంతో పార్టీ దేశంలో బలహీనపడిందనే చెప్పాలి. ఈ క్రమంలో ఆ పార్టీ నుంచి ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.

ఆ సమయంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్?బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్? ఎలియాస్? సోను రాసిన లేఖ సంచలనం సృష్టించింది. ఆయుధాలు వదిలేసి శాంతి చర్చలకు వెళ్లాలని సూచించారు. అయితే మిగతా అగ్రనేతలైన హిడ్మా, దేవ్?జీ దీన్ని వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దీనికి ప్రతిగా వేణుగోపాల్? 22 పేజీల సుదీర్ఘ లేఖను సోమవారం విడుదల చేశారు. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించడానికి బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం మినహా మరో మార్గం లేదని ఆయన లేఖలో తెలిపారు.

ఇందుకు సంబంధించిన వివరాలు ఆయన మాటల్లోనే, ఇంతకాలం పార్టీ చేసిన తప్పులకు, ఉద్యమం ఓడిపోకుండా కాపాడలేకపోయినందుకు బాధ్యత వహిస్తూ పొలిట్?బ్యూరో సభ్యుడిగా క్షమాపణ కోరుతున్నానని అన్నారు. ఇంత నష్టానికి, ఇన్ని బలిదానాలకు దారి తీసిన విప్లవోద్యమ బాధ్యతల్లో కొనసాగడానికి ఇక ఎంత మాత్రం అర్హుడిని కాదని భావిస్తున్నానని పేర్కొన్నారు. ప్రస్తుతం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఇలాంటి నిర్ణయం సరైంది కాదని భావించవచ్చని, కానీ పరిస్థితులు దీన్ని అనివార్యంగా చేశాయని, వందల మంది మావోయిస్టులను కోల్పోతున్న పరిస్థితుల్లో పార్టీ పిడివాద, అతివాద విధానాల నుంచి మిగిలి వారినైనా కాపాడుకోవాలని సూచించారు.

28 ఏళ్లు కేంద్ర కమిటీ, 18 ఏళ్లు పొలిట్?బ్యూరో సభ్యుడిగా పార్టీలో ఎన్నో లోపాలను గమనించానన్నారు. 1998 నుంచి ఉమ్మడి ఏపీలో దెబ్బతింటూ వచ్చామని అన్నారు. 2003లో ఉత్తర తెలంగాణ నుంచి బలగాలను దండకారణ్యానికి తరలించామని చెప్పారు. 2005 నాటికి ఏపీలో పార్టీ పూర్తిగా దెబ్బతిన్నదని ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. మన బలాన్ని ఎక్కువగా, ప్రత్యర్థి బలాన్ని తక్కువగా అంచనా వేయడం తప్పుడు నిర్ణయం. పార్టీ బేస్? క్యాంపులు ఏర్పాటు చేసుకోవాలన్న ఉద్దేశంతో ఆదివాసీ రైతులకు ప్రభుత్వాలు ఇచ్చే భూమి పట్టాలను సైతం వద్దన్నాం. దీనికి ప్రతిగా జనతన సర్కారే పట్టాలు ఇస్తోందని చెప్పాం. కానీ ఆ పట్టాలకు విలువ లేదని, రైతుల అవసరాలు తీర్చలేవని కేంద్ర కమిటీ గ్రహించలేకపోయింది. చివరకు ప్రజలు ఆధార్?కార్డులు తెచ్చుకోవడాన్నీ వ్యతిరేకించాం. జనతన సర్కారు బడుల్లో చదువులకు కూడా విలువ లేకుండా పోయింది.” – సోనూ రాసిన లేఖ

**ప్రజలు ఆధార్? కార్డులు చాటుగా వెళ్లి తెచ్చుకున్నారు :**

ఇలాంటి తప్పులు సరిదిద్దుకోవాలంటే ప్రజల మధ్యకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పుడు ఉద్యమాన్ని కాపాడుకోవడం, కేడర్?ను రక్షించుకోవడం కావాలన్నారు. అనవసర త్యాగాలకు అంతం పలుకుతూ, నూతన పద్ధతుల్లో పురోగమిస్తే అంతిమ విజయం ప్రజలదేనని స్పష్టం చేశారు. ఈ లేఖ పూర్తిగా చదివి, సహచరులతో చర్చించి, తగు నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నా అంటూ తన తోటి మావోయిస్టు నాయకులకు వేణుగోపాల్? విజ్ఞప్తి చేశారు.

# ఈ-క్రాప్ నమోదు గడువు అక్టోబర్ 25

### రైతులకు ఊరటనిచ్చిన ప్రభుత్వం

**టి మీడియా, అక్టోబర్ 7, కృష్ణా:**



సామాజిక తనిఖీ, సవరింపులు, మార్పుచేర్పులకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ-క్రాప్ తుది జాబితాను ఈ నెల 31న రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించనున్నట్లు వివరించారు. గతంలో ఈ-క్రాప్? నమోదుకు వెళ్తే సాంకేతిక సమస్య వల్ల నమోదు చేయలేదని, ఇప్పుడు అటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రభుత్వం గడువు పెంచినందుకు తమకు మంచి జరుగుతుందని రైతులు చెబుతున్నారు. రైతులు పండించిన పంటల సేకరణ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లింపునకు ప్రభుత్వం ఈ-క్రాప్?ను ప్రామాణికంగా తీసుకుంటోంది. పంటల సాగు ప్రారంభమై రెండు నెలలు దాటినా కూడా కృష్ణా జిల్లాలో ఈ-క్రాప్ నమోదు అనుకున్న స్థాయిలో జరగడం లేదని రైతులు చెబుతున్నారు. ఈ ఖరీఫ్? సీజన్ ప్రారంభంలో వ్యవసాయశాఖ సహాయకుల బదిలీలు రైతులకు శాపంగా మారాయి. ప్రభుత్వం తొలుత సెప్టెంబర్ నెలాఖరుకు గడువు తేదీని నిర్దేశించింది. జిల్లాలో ఈ-క్రాప్ నమోదులో ఇబ్బందులు తలెత్తడం వల్ల పంట నమోదు ముందుకు సాగలేదు. ప్రారంభం నుంచి కూడా పంట నమోదు ప్రక్రియ రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. నమోదుకు రైతు సేవా కేంద్రాల చుట్టూ అన్నదాతలు ప్రదక్షణలు చేస్తున్నారు. రైతులు క్షేత్రస్థాయిలో సాగు చేసిన పంటలను పరిశీలించి వాటి వివరాలను వీవీఏలు ఈ-క్రాప్ నమోదు చేయాల్సి ఉంది. ఈ సీజన్ ప్రారంభంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో 475 మంది వీవీఏలను బదిలీ చేశారు. జిల్లాలో 3,55,824 హెక్టార్లలో రైతులు ఖరీఫ్?ను సాగు చేస్తున్నారు. ఈసారి ఈ-కేవైసీని నోటిఫైడ్ పంటలకు మాత్రమే పరిమితం చేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా వ్యవసాయ, ఉద్యాన, పట్టు, సామాజిక అడవులు, సాగు చేయని బీడు భూములను ఈ-పంటలో నమోదు చేయాల్సి ఉంది. సచివాలయ ఉద్యోగులు బదిలీ కావడం, కొత్త ప్రాంతాల్లో సిబ్బంది భూ సర్వే నంబర్లు గుర్తించలేకపోవడం, గత రెండు నెలలు అధికారులు యూరియా సరఫరాపైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టడం, సాంకేతిక సమస్యలు వంటి కారణాలతో ఈ-క్రాప్ నమోదులో ఇబ్బందులు తలెత్తాయని రైతులు చెబుతున్నారు. పంట నమోదులో జాప్యం జరిగి తాము పంటను ఈ-క్రాప్? చేయించుకోలేకపోతే తర్వాత ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందని గతంలో జరిగిన ఘటనలను గుర్తుకు తెచ్చుకుని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో తాము పెట్టిన పెట్టుబడి గంగలో కలిసిపోతుందన్నారు. తమకు ఆర్థికంగా భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కొంత నష్టపరిహారం ఇస్తుందని అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం తమకు కొంత ఉపసమనంగా ఉంటుందన్నారు. ఈ-క్రాప్ నమోదు చేయకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ది తమకు అందదని వాపోతున్నారు. కృష్ణా జిల్లాలో ఈ పంట నమోదు దాదాపు 90 శాతం వరకు పూర్తయిందని అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. పంట నమోదు కోసం రైతు సేవా కేంద్రాలకు వెళ్తే అక్కడ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదంటున్నారు. ఒకవేళ్ల సిబ్బంది ఉన్నా సర్వర్ సమస్య ఉందంటూ పంట నమోదు చేయడంలో ఇబ్బందులు వస్తున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వం చేపట్టిన మంచి ఆలోచనకు ఉద్యోగులు సహకారం అందిస్తేనే తమకు మంచి జరుగుతుందని అన్నదాతలు అంటున్నారు. ఈ-క్రాప్‌లో పంట నమోదుకు సమయం ఇవ్వడంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే నమోదు కోసం రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని అందుబాటులో ఉంచి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పంట నమోదు జరిగితే అనుకోని ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో తమకు ఆర్థికంగా కొంత వెసులుబాటు వస్తుందని చెబుతున్నారు.

# తయారీ అక్కడ బాట్లింగ్ ఇక్కడ



### అన్నమయ్య టూ ఎన్టీఆర్ జిల్లాకు మద్యం లింకులు

**టి మీడియా, అక్టోబర్ 7, అన్నమయ్య జిల్లా:** ములకలచెరువులో బయటపడిన నకిలీ మద్యం తయారీ లింకులు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో బయటపడ్డాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు (ఏ–1) అద్దేపల్లి జనార్దనరావుకు చెందిన ఇబ్రహీంపట్నంలోని 2 గోదాముల్లో ఎక్సైజ్ అధికారులు సోమవారం తనిఖీలు చేపట్టారు. ములకలచెరువులో తయారుచేసిన నకిలీ మద్యాన్ని ఇక్కడి బాట్లింగ్ యూనిట్‌లో ప్రాసెసింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఓల్డ్ అడ్మిరల్, క్లాసిక్ బ్లూ, కేరళ మాల్ట్, మంజీరా తదితర మద్యం బ్రాండ్ల ఒరిజినల్ లేబుళ్లతో నకిలీ మద్యాన్ని వేల కొద్దీ క్వార్టర్ బాటిళ్లలో నింపుతున్నారు. ఇవి ఒరిజినల్ బ్రాండ్లకు తీసిపోని విధంగా ఉన్నాయి. మూతలు బిగించే యంత్రాలు, హోలోగ్రామ్ స్టిక్కర్లు, కార్టన్లను గుర్తించారు. ఇక్కడి నుంచి మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులకు తరలిస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తన తమ్ముడు జగన్మోహనరావు సాయంతో జనార్దన్‌రావు ఈ దందా నడిపిస్తున్నట్లు బయటపడింది.

**పచారీ కొట్టుతో ఆరంభించి:**

ఇబ్రహీంపట్నానికి చెందిన జనార్దన్‌రావు తొలుత ఓ పచారీ దుకాణం నిర్వహించేవారు. అలానే గతంలో ఐపీ పెట్టినట్లు తెలిసింది. 2012లో మద్యం వ్యాపారంలోకి అడుగుపెట్టారు. ఇటీవలి వేలంలో జనార్దనరావు తన పేరుతో ఒక బార్‌ను దక్కించుకున్నారు. ఎక్సైజ్ అధికారులు జనార్దన్‌రావు వ్యాపారాలపై ఆరా తీసి, అతని సన్నిహితులను విచారించారు. సోదరుడు జగన్మోహన్‌రావును విచారించినప్పుడు ఇబ్రహీంపట్నంలో గోదాము ఉన్నట్టు తేలింది. ఇక్కడ తనిఖీలు చేపట్టగా భారీగా క్యాన్లు, నకిలీ మద్యం నింపిన సీసాలు, లేబుళ్లు, హోలోగ్రామ్ స్టిక్కర్లు, వేలకొద్దీ బాటిళ్లతో కూడిన ప్యాకింగ్ యూనిట్‌ను గుర్తించారు. ములకలచెరువులో రెక్టిఫైడ్ స్పిరిట్, మాల్ట్, కారమెల్‌ను కలిపి మద్యాన్ని తయారుచేసి, ఇబ్రహీంపట్నానికి రహస్యంగా తీసుకెళ్లేవారు. ఇందుకోసం నమ్మకమైన కూలీలను నియమించుకున్నారు. ఈ వ్యవహారాలను జగన్మోహన్‌రావు చూసుకునేవారు. జనార్దన్‌రావు వ్యాపార నిమిత్తం సెప్టెంబర్ 24న ఆఫ్రికా దేశాలకు వెళ్లి, తిరిగి రాలేదని తెలిసింది.

**తెనాలిలోని వైఎస్సార్సీపీ కార్యకర్త ఇంట్లో తనిఖీలు:**

ఇదే కేసులో ఏ–12 నిందితుడిగా ఉన్న గుంటూరు జిల్లా తెనాలిలోని ఐతానగర్‌కు చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త కొడాలి శ్రీనివాసరావు నివాసంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేశారు. 2 రోజులుగా పరారీలో ఉన్న అతడిని పట్టుకునేందుకు 3 ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. శ్రీనివాసరావు 2024 ఎన్నికల్లో ఐతానగర్ పోలింగ్ బూత్‌లో వైఎస్సార్సీపీ తరఫున పోలింగ్ ఏజెంట్‌గా వ్యవహరించాడు. ఏ–1 జనార్దన్‌రావు ములకలచెరువులోని షెడ్డును శ్రీనివాసరావు పేరుతోనే లీజుకు తీసుకున్నట్లు సమాచారం.

**అనారోగ్యంతో విదేశాల్లో ఉన్నా:**

అనారోగ్య కారణాలతో బయటి దేశంలో ఉన్నానని త్వరలో స్వదేశానికి వచ్చి అన్ని విషయాలు బయట పెడతానని నకిలీ మద్యం తయారీ కేసులో ఏ1 నిందితుడు అద్దేపల్లి జనార్దన్‌రావు అన్నారు. దక్షిణాఫ్రికా నుంచి జనార్దన్?రావు సోమవారం ఓ వీడియోని విడుదల చేశారు. అందులో ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం తయారీపై సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్నానని వాస్తవానికి తంబళ్లపల్లెలోని టీడీపీ నేతలకు, ఇతరులకు ఏ సంబంధమూ లేదని తెలిపారు. రాజకీయంగా మమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి, ఇతరులకు లబ్ధి చేకూర్చడానికే ఇదంతా చేస్తున్నారని పేర్కొన్నారు.

**భారీగా దొరికిన నకిలీ మద్యం:**

తనిఖీల్లో 4 బ్రాండ్లకు చెందిన 26 కేసులను ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. వీటిలో 1,272 బాటిళ్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. 95 క్యాన్లలో 3,325 లీటర్ల నకిలీ మద్యం దొరికింది. స్పిరిట్‌తో కలిపి మొత్తం 4,729 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఓల్డ్ అడ్మిరల్ బ్రాండ్‌కు చెందిన 6,500 లేబుళ్లను గుర్తించారు. 22000 ఖాళీ సీసాలు, 6 పెద్ద ఖాళీ క్యాన్లు దొరికాయి. ఇక్కడి నుంచి కల్తీ మద్యాన్ని వివిధ ప్రాంతాల్లోని బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. తమ బార్‌లోనూ ఇదే అమ్ముతున్నామని జగన్మోహన్‌రావు అంగీకరించినట్లు తెలిసింది. దీనిపై భవానీపురం ఎక్సైజ్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# వాల్మీకి మహర్షి జయంతి వేడుకలలో డి నారాయణ

**టీ మీడియా ,అక్టోబర్ 7 ,వనపర్తి బ్యూరో :**

బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డి.నారాయణ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు వాల్మీకి బోయ కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల్లో వాల్మీకుల చేతుల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవంత ప్పదని హెచ్చరించారు.